**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 01.03.2017.**

# 25వ డివిజన్‌లో మహిళా మిత్ర పై అవగాహనా సదస్సు

ది.01.03.2017న ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లికార్జున పేట, సంపర తాతాబ్బాయి కళ్యాణమండపంలో ఉదయం 10.00గంటల నుండి 13.00 గంటల వరకు మహిళా మిత్ర సభ్యురాలు శ్రీమతి పి.కుమారి గారు, సోషల్ వర్కర్ శ్రీమతి ఉమామహేశ్వరి గారు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.శ్రీమతి స్వర్ణకుమారి గార్ల ఆధ్వర్యంలో మహిళా మిత్రపై అవగాహనాకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడికుటుంబ వ్యవస్థ ఉన్న సమయంలో పెద్దలు తగదాలు పడే భార్యభర్తలకు కౌన్సిలింగ్ చేసేవారు. కాని ఇప్పుడు ఉమ్మడి కుటుంబవ్యవస్థ లేనందున ఫ్యామిలీ కౌన్సిలర్స్ ఆ బాధ్యత తీసుకోవలెనని, అలాగే తల్లిదండ్రులు వారి పిల్లలతో ఎక్కువ సమయము గడపనందున వారి మధ్య సత్సంబంధాలు ఉండటం లేదు. దీని వలన పిల్లలు చెడు మార్గాలు పట్టుచున్నారని కావున కళాశాలలో మానవ సంబంధాలు మరియు మానవతా విలువల గురించి ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేయాలని, కళాశాల విద్యార్థులను అప్పుడప్పుడు సోషల్ సర్వీస్ చేయడానికి బయటకు పంపవలెనని దాని వలన వారికి సమాజంలో ఎలా నడుచుకోవాలి మరియు ఏమి జరుగుతున్నది అన్నది వారికి తెలుస్తుందని చెప్పినారు.

ప్రతి స్టేషన్‌లో మహిళా మిత్ర సమన్వయ కర్తలను ఏర్పాటు చేయడం. మరియు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 నుండి 15 మంది మహిళలను స్వచ్ఛందంగా మహిళా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కృషి చేసే వారిని ఆహ్వానించడం జరిగింది. వీరు ఆ స్టేషన్ పరిధిలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించడం వాటిపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం మరియు వివిధ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు. ప్రతి మహిళలు వారికి ఏ సమస్య ఉన్నా ఈ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేయవచ్చు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వారి సమస్యలను ఈ బృందాలు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం మరియు వాటి వివరాలను పై అధికారులకు తెలియజేసి తదుపరి కార్యాచరణ తెలుసుకోవడం జరుగుతుంది. దీని వలన బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుంది.

మహిళలు మరియు యువతులు మీ కంటి ముందు ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను ఆకతాయిలు ఎటువంటి ఇబ్బందులకు గురిచేయడం వంటివి జరిగితే వెంటనే డయల్ 100 లేదా మహిళా మిత్ర సమన్వయ కర్తలకు ఫోన్ ద్వారా తెలియజేసిన సత్వరమే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అంతేకాకుండా ఈ సమావేశానికి వచ్చిన వారితో విజయవాడ నందు పోలీసు వారి ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కుటుంబ తగాదాలతో వచ్చే భార్యభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి భార్యభర్తలు విడిపోకుండా ఉండటానికి చూస్తారని చెప్పినారు. ఇవేకాకుండా మహిళలు సంఘంలో ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చుపిస్తారని తెలియజేశారు. అదే విధముగా మహిళా మిత్ర ద్వారా మహిళలను చైతన్యవంతులను చేసి, ప్రోయాక్టివ్ పోలీసింగ్ చేస్తామని చెప్పినారు.

ఈ కార్యక్రమంలో మహిళా మిత్ర సభ్యురాలు శ్రీమతి పి.కుమారి గారు, సోషల్ వర్కర్ శ్రీమతి ఉమామహేశ్వరి గారు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.శ్రీమతి స్వర్ణకుమారి, ఒన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ శ్రీ కాశీ విశ్వనాధం గారు మరియు 25వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ వెంకటేశ్వర రావు(చంటి) గార్లతో పాటు 25వ డివిజన్‌కు చెందిన సుమారు 100 మంది మహిళలు పాల్గొన్నారు.